# కథావేదిక


మంచి కథల్ని మళ్లీ మళ్లీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

"తాతయ్యగారికి పదవీ విరమణ శుభాకాంక్షలు చెప్పు..." ప్రక్క వాటా వాళ్ల అమ్మాయి తన నాలుగేళ్ల కూతురితో చెప్తూండగా విని నవ్వుకున్నాడు కృష్ణమూర్తి.

"పదవీ విరమణ చేస్తున్నందుకు శుభాకాంక్షలు తెలపాలా!?"

## జ్ఞాపకం

-కె.కె.భాగ్యశ్రీ



నిజానికి 'రిటైర్' అవుతున్నందుకు 'కండొలెన్సెస్' తెలియజేయాలి. అన్ని రోజుల పాటు ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వర్తించిన మీదట "ఇక మీదట నువ్వు ఉద్యోగం చెయ్యడానికి అనర్హుడివి" అంటూ ముద్ర వేసి ఇంట్లో కూర్చోబెట్టడం విచారకరం కాక మరేమిటి?

కృష్ణమూర్తి పెదవుల మీద అంతవరకు కొలువైన చిరునవ్వు హఠాత్తుగా ఆగిపోయింది.

మరి రెండు నెలల్లో తను కూడా రిటైరైపోతున్నాడుగా!

అప్పుడు తనూ ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవాలి...

ఎలా తోస్తుంది!

ఖాళీ సమయాన్ని ఏ విధంగా గడపాలి!...


'పని లేని వాడి బుర్ర దయ్యాల కార్ఖానా' అన్నట్లుగా తన మెదడు తయారవుతుందా!

"నో...నో... ఎన్నటికీ అలా కానివ్వడు"



## నిజమా?

స్నేహకి వివాహం చేసి తమ బాధ్యతలు నెరవేర్చుకోవాలని ఆమె తల్లిదండ్రులు భావిస్తున్నారట. చెన్నయ్‌కి చెందిన ఓ నగల వ్యాపారితో స్నేహ వివాహం దాదాపు ఖాయం అయినట్టేనని అంటున్నారు. సినిమా ఇండస్ట్రీతో సంబంధాలు (ఫైనాన్స్ చేయడం) వున్న అతనిని స్నేహ కూడా ఇష్టపడుతోందిట.




అసహనంగా తలవిదిల్చాడు కృష్ణమూర్తి.

ఏదో విధంగా, తనకు దొరికిన సమయాన్ని సద్వినియోగపరచుకుంటాడు.

"ఏమండీ... త్వరగా స్నానం చేసి రండి. టిఫిన్ రెడీ... మళ్లీ లేటైందంటూ ఒకటే చిందులు తొక్కుతారు."

వంటింట్లోంచి అరిచింది సావిత్రి.

"ఎంతా... ఇంకొక్క రెండు నెలలు. ఆ తరువాత ఆమెకే రన్నింగ్‌రేస్‌లు ఉండవు..."

ఆలోచనలు చెదిరిన కృష్ణమూర్తి గబ గబ లేచి స్నానానికి వెళ్లాడు.

అతడు స్నానం చేసి వచ్చేసరికి ప్లేట్లో దూదుల్లాంటి వేడివేడి ఇడ్లీలు, కొబ్బరి చెట్నీ, కారప్పొడి, ప్రక్కనే చిన్ని గిన్నెలో వెన్నకాచిన నెయ్యి... అన్నీ సిద్ధం చేసింది సావిత్రి.

ఇడ్లీ తుంచి నోట్లో వేసుకొని భార్యవైపు చూశాడు కృష్ణమూర్తి. పనిభారం వలన కలిగిన అలసటతో ఆమె ముఖం వాడిపోయి ఉంది. ఆమెను చూస్తే జాలేసింది ఆయనకి.

అతడి ప్లేట్లో మరి రెండు ఇడ్లీలు వడ్డించి, వేడి వేడిగా పొగలు క్రక్కుతూ ఘుమ ఘుమలాడుతున్న ఫిల్టర్ కాఫీ తీసుకొచ్చి టేబుల్ మీద పెట్టింది సావిత్రి.

తనకేం కావాలో అత్యంత శ్రద్ధాసక్తులతో అమర్చి పెడుతున్న అర్ధాంగి మీద అనురాగం వెల్లువై పొంగుకొచ్చింది కృష్ణమూర్తికి.

"అమ్మా ఇందిరా... నీకు, విష్ణుకి, పింకీకి కూడా బాక్స్‌లు రెడీ చేశాను..." వరండాలో కూతుర్ని స్కూల్‌కి తయారుచేస్తున్న కోడలితో నెమ్మదిగా చెప్పింది సావిత్రి.

"అయిపోయింది అత్తయ్యగారూ... ఈ రాకాసి ఎంతకీ తెమలటం లేదు. ఏం చేయమంటారు?"

జడలు వేయించుకోనని మారాం చేస్తున్న కూతురి వీపు మీద రెండు దరువులు వేస్తూ బదులిచ్చింది ఇందిర.

పాపం! సావిత్రి... కాళ్లకి చక్రాలున్నట్లుగా గిర గిర తిరుగుతూ అందరికీ అన్నీ అమరుస్తుంది.

అలాగని కోడలుపిల్లని తప్పు పట్టేందుకు లేదు. అవకాశమున్నంత మేరకు ఆ అమ్మాయి పని చేస్తుంది.

విష్ణు ఎనిమిదయ్యేసరికి బయలుదేరిపోతాడు.

ఆ వెనకాలే ఇందిర పింకీని స్కూల్లో దింపేసి అట్నుంచటే ఆఫీస్‌కెళ్లిపోతుంది.

వీళ్లందరికీ... ఎనిమిది లోపు వండి వార్చి, టిఫిన్‌లు పెట్టి, బాక్స్‌లు కట్టి అందించే పూచీ సావిత్రిది.

మధ్య మధ్య డెబ్బైయ్యేవ పడిలో పడిన తన మాతృ దేవత మహాలక్ష్మమ్మకి కావల్సినవన్నీ అందిస్తూ... అప్పుడప్పుడు ఆమె చేత నాలుగు చీవాట్లు తింటూ యధాశక్తి కష్టపడుతోంది.

అటు కోడలికి, ఇటు అత్తగారికీ ఇద్దరికీ సేవ చేసే మహద్భాగ్యం సావిత్రి పొందింది.

ఆమె సంధి యుగానికి ప్రతినిధి అనుకున్నాడు కృష్ణమూర్తి.

అందుకే... తాను రిటైరైన తరువాత, పెళ్లానికి ఇంటి పనిలో, వంట పనిలో సహాయం చేయాలి. మనవరాల్ని స్కూలుకి దిగబెట్టాలి. ఇంట్లో ఇక ఎవరికీ ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవాలి తను.

ఇన్నాళ్లూ వృత్తి వ్యవహారాల్లోని ఒత్తిడుల వలన అటు తల్లితోగానీ, ఇటు భార్యతోగానీ ఎక్కువసేపు గడపలేకపోయాడు.

ఇకమీదట సాధ్యమైనంత ఎక్కువ సమయం వారి కోసం వెచ్చించి, వారికి ఆనందాన్ని కలుగజేయాలి.

అలాగైతేనే పదవీ విరమణానంతరం తనకు లభించే ఖాళీ సమయాన్ని సద్వినియోగపరచుకోగలడు.

ఆ సాయంత్రం తన మనసులోని మాటను ప్రియమిత్రుడు పద్మనాభంతో చెప్పాడు కృష్ణమూర్తి.

అతగాడు అదోక రకంగా నవ్వాడు. ఆ నవ్వులో మర్మం ఏమిటో కృష్ణమూర్తికి బోధపడలేదు.

పద్మనాభం కృష్ణమూర్తికన్నా ఆరు నెలలు పెద్దవాడు. తాజాగా రిటైరైనాడు.

పదవీ విరమణానంతరం అతడి అనుభవాలేంటో తెలుసుకోవాలన్న ఆసక్తి కనబరిచాడు కృష్ణమూర్తి.

"తినబోతూ రుచెందుకు? నువ్వూ రిటైరవుతావుగా" నర్మగర్భంగా అన్నాడు పద్మనాభం.

కృష్ణమూర్తి రిటైరయ్యాడు.

ఫంక్షన్ చాలా గ్రాండ్‌గా జరిపి అరతులం ఎత్తు బంగారు ఉంగరం బహూకరించారు ఆఫీస్ స్టాఫ్. దండలు వేసి, శాలువాలు కప్పి, పూల బోకే చేతికిచ్చి సత్కరించారు.

ఆ సభకి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు.

"రేపట్నుంచీ తను ప్రవర్తించే తీరు చూసి వాళ్లందరూ ఆశ్చర్యపడాలి... ఆనందంతో పొంగిపోవాలి... అందరూ తనని మెచ్చుకోవాలి."

నిద్రపోయే ముందు ఇవన్నీ పదే పదే మదిలో మననం చేసుకున్నాడు కృష్ణమూర్తి.

***

గడియారం అయిదు కొట్టింది. సావిత్రి నిద్ర లేచి, సూత్రాలు కళ్లకద్దుకుని మంచం దిగింది.

"మరి కాస్సేపు పడుకోరాదూ..." ప్రేమగా అన్నాడు అలారం మోతకి మెలకువ వచ్చిన కృష్ణమూర్తి.

అతడి వైపు ఓసారి చూసి మాట్లాడకుండా మంచం దిగింది సావిత్రి.

ఆ చూపులో "రిటైరైంది నువ్వు... నేను కాదు..." అన్న అర్థం కనిపించిందతడికి.

"నిజమే... ఆడవాళ్లకి రిటైర్‌మెంట్ లేదు." బాధగా అనుకున్నాడు.

రోజూ ఏడింటిదాకా నిద్ర లేవని కృష్ణమూర్తికి మరి పడుకోవాలనిపించలేదు.

లేచి కాలకృత్యాలు తీర్చుకుని వంటగదిలోకి దూరాడు.

అతడికి కాఫీ కలిపిచ్చి కూరగాయల బుట్ట, కత్తిపీట ముందేసుకు కూర్చుంది సావిత్రి.

ఆలోపు ఇందిర కూడా నిద్ర లేచి ఇళ్లు, గుమ్మాలు తుడిచి కూతుర్ని లేపి చదివించసాగింది.

"నీకింకేమైనా పని ఉంటే చూసుకో... కూరలు నేను తరిగి పెడతాను..." అన్నాడు కృష్ణమూర్తి భార్యామణికి సహాయం చేసే సదుద్దేశ్యంతో కుర్చీ దగ్గరకు లాక్కుంటూ.

"నా ముఖం... మీ వల్లేమవుతుంది... అలవాటు లేని ఓపాసన దేనికి?" వారించింది సావిత్రి.

"ప్రయత్నించి చూస్తాను..." అంటూ పీలర్ తీసుకుని బీరకాయలు చెక్కు తీయసాగాడు.

ఎన్నడూ చేయని పని కావడంతో తొక్కుతో పాటు బీరకాయ కూడా పెద్ద పెద్ద పెచ్చులుగా ఊడి వస్తోంది.

"అయ్యో రాతా! ఇలాగా చెక్కు తీసేదీ... ఇలా అయితే కె.జి. బీరకాయలూ పావుకేజీకి కూడా రావు..." కృష్ణమూర్తి చేతుల్లోంచి పీలర్ లాక్కుంది సావిత్రి సుతారంగా.

"పోనీ.. నువ్వు చెక్కు తీసియ్యి... నేను ముక్కలు కోసి పెడతాను..." పట్టు వదలని విక్రమార్కుడే అయ్యాడు కృష్ణమూర్తి.

"జాగ్రత్త... కోసుకోగలరు..." సావిత్రి మాట ఇంకా నోట్లోనే ఉంది... బీరకాయ ముక్కతో పాటు తన వేలూ తెగ్గొట్టుకున్నాడు కృష్ణమూర్తి.

రక్తం బొట బొట కారసాగింది.


"అయ్యయ్యో... మీకెందుకొచ్చిన గోలంటే వినరు కదా! ఇప్పుడు చూడండి..." గుడ్డ తడిపి వేలికి కట్టు కడుతూ కళ్లనీళ్లతో మందలించింది సావిత్రి.

"ఎందుకు నాన్నా... అక్కరలేని యాతన... హాయిగా కాఫీ త్రాగుతూ పేపర్ చదువుకోక..." ఉచిత సలహా ఒకటి పారేశాడు విష్ణు.

అక్కడే కూర్చుని పింకీ చేత హోమ్‌వర్క్ చేయిస్తున్న ఇందిర "మరే... మీ పాటి జ్ఞానం, తెలివితేటలు ఆయనకెక్కడివీ... కనీసం ఈ వయసులోనైనా అత్తయ్యగారికి సహాయపడాలన్న కోరిక కలిగింది ఆయనకి... మీరూ ఉన్నారు

## క్యాబేజీతో చర్మానికి కాంతి

సౌందర్యానికి సంబంధించిన సమస్యలన్నిటికీ బ్యూటీషియన్ల దగ్గరికి, ఇతర నిపుణుల దగ్గరికి పరుగెత్తనక్కర్లేదు. డబ్బు ఖర్చు పెట్టనక్కర్లేదు. చర్మం మృదువుగా మెరవాలంటే వంటింట్లో వున్న వాటితో ప్రయత్నించి చూడండి. చర్మానికి మృదుత్వాన్ని ఇవ్వడంలో క్యాబేజీని మించినది లేదు. ఇందులో ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందుకని క్యాబేజీ ఉడికించిన నీటిని పారబోయకండి. చల్లార్చిన ఆ నీటితో శుభ్రంగా ముఖం కడుక్కోండి. అక్రోట్ పప్పుల పొడి, తేనె, నిమ్మరసం సమపాళ్లలో తీసుకుని బాగా కలిపి ముఖానికి నలుగులా పెడితే మృదువుగా కాంతివంతంగా చర్మం మీ సొంతమవుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి టమాటాలు బాగా ఉపయోగపడతాయి. టమాటాని సగానికి కోసి ముఖానికి, చేతులకు రుద్ది, పావుగంట తరువాత కడిగేయాలి. చర్మం శుభ్రపడుతుంది. చర్మగ్రంథులు శుభ్రమవుతాయి.



-కాలిపు శంకరరావు



ఎందుకూ!'' సందు దొరికింది కదాని దెప్పి పొడిచింది ఇందిర.

"గాలి నా వైపు మళ్లిందేంటిరా దేముడా!'' అనుకుంటూ పేపర్ పట్టుకు గది లోకి వెళ్లిపోయాడు విష్ణు


రోజువారీ కార్యక్రమాలు యధావిధిగా ముగిశాయి.

ఆఫీస్‌కి బయలుదేరుతున్న కోడలితో "పింకీని నేను స్కూల్‌కి దిగబెడ తాను లేమ్మా...'' అన్నాడు కృష్ణమూర్తి.

"మీకెందుకు మామయ్యగారూ... అనవసర శ్రమ. నేనెటూ అటే వెళ్లాలి. మీరు హాయిగా రెస్ట్ తీసుకోండి...'' సున్నితంగా చెప్పేసి పింకీని తీసుకుని బయటపడింది ఇందిర.


అయోమయంగా చూస్తూ ఉండిపోయాడు కృష్ణమూర్తి. వీళ్లెవరూ తన సేవల్ని ఉపయోగించుకోవాలనుకోవటం లేదేమిటి?

వంటింటి పని చక్కబెడుతున్న సావిత్రితో "త్వరగా పని చేసుకు రావోయ్... నీతో కబుర్లాడి చాలా రోజులైంది.'' అన్నాడు కృష్ణమూర్తి.



## ప్చ్...బ్యాడ్‌లక్

'ధూమ్-2' ఓ సన్నివేశానికిగాను బిపాషాబసు స్విమ్మింగ్‌ని తప్పనిసరిగా నేర్చుకోవాల్సి వచ్చిందిట. ఇంత కష్టపడి స్విమ్మింగ్ నేర్చుకున్నాక ఆ సీన్ తీయడం కుదరలేదట. షూటింగ్ టైముకి సముద్రంలో వాతావరణం బాగా లేకపోవడంతో ఆ సీన్‌నే కాన్సిల్ చేయడంతో, తన స్విమ్మింగ్ ప్రావీణ్యాన్ని బిపాషా ప్రదర్శించడానికి వీలుపడలేదు. ఏదయితేనేం స్విమ్మింగ్ అంటే ఏమిటో తెలియని బిపాషా ఈ చిత్రం పుణ్యమా అని స్విమ్మింగ్ నేర్చుకోగలిగింది.




అతడి వైపు చుర చుర చూస్తూ "మీతో కబుర్లాడే తీరుబాటు నాకెక్కడిదీ... పదకొండు గంటలకి విశాలాక్షి పిన్నిగారింట్లో సాయిబాబా భజనుంది. నేను వెళ్లాలి. అన్నీ వండి టేబిల్ మీద పెట్టాను. నే వచ్చేలోపు ఆకలైతే పెట్టుకు తినండి...'' అంది సావిత్రి.

హతాశుడయ్యాడు కృష్ణమూర్తి.

ఇంట్లో వారి వైఖరి జీర్ణించుకోలేకున్నాడు.

"పోనీ... సావిత్రి వెళ్తే వెళ్లింది. అమ్మతో మాట్లాడి చాలా రోజులైంది. మనసు విప్పి పసితనపు ముచ్చట్లన్నీ గుర్తు చేసుకోవాలి...''

హాల్లో సోఫాలో కూర్చుని టీవీ చూస్తున్న మాతృమూర్తి సన్నిధికి చేరుకున్నాడు కృష్ణమూర్తి.

ఆమె ప్రక్కనే ఆశీనుడవుతూ "అమ్మా...'' అంటూ భక్తిగా పిలిచాడు.

"ఏమిటిరా కృష్ణుడూ...'' టీవీ స్క్రీన్ మీద నుండి చూపు తిప్పకుండానే ప్రశ్నించింది ఆవిడ...

"కాస్సేపేమైనా కబుర్లు చెప్పమ్మా!'' అమ్మ దగ్గర తాయిలం కావాలని మారాం చేసే పసిబాలుడిలా గారాలుపోయాడు కృష్ణమూర్తి.

"ఉండరా కృష్ణుడూ... 'మా' టీవీలో 'గృహలక్ష్మి' సీరియల్ వస్తోంది. కాస్సేపు నన్ను కదిలించకు...'' అధికారం ఉట్టిపడే స్వరంతో ఆజ్ఞ జారీ చేసింది మహాలక్ష్మమ్మ.

షాక్ మీద షాక్...

కన్నతల్లి దగ్గరా అదే తిరస్కారం ఎదురయ్యేసరికి తట్టుకోలేకపోయాడు కృష్ణమూర్తి.

మాట్లాడకుండా వెళ్లి తన గదిలో మంచం మీద పడుకొని ఆలోచనలో పడ్డాడు.

తగినంత సమయం దొరక్క... ఇన్నాళ్లుగా వారితో గడిపే వీలు పోగొట్టుకున్నానని అల్లల్లాడాడతను.

తీరా... తరుణం కుదరి, తలపులు పంచుకుందామంటే వీళ్లేంటి!? ఇలా ప్రవర్తిస్తున్నారూ!...

రిటైరైన భర్తతో మనసు విప్పి మంచి - చెడ్డ మాట్లాడేందుకు తీరిక లేని వ్యాపకాలు సావిత్రివి.

ఉరుకులు - పరుగుల జీవితం కొడుకు, కోడళ్లది... మనవరాలితో సరదాగా గడపాలంటే... అంతకన్నా బిజీ బ్రతుకు ఆ పాపది...

తల్లి సంగతి సరేసరి.

టీవీ ఉంటే అన్నపానాదులు సైతం అక్కరలేదు.

ఎవరూ తన అంతరంగాన్ని అర్థం చేసుకోరేం!? అలసి - సొలసిన తన మనసుని సేదతీర్చే ప్రయత్నం చేయరేం?

ఆవేదనతో గుండె బరువెక్కింది కృష్ణమూర్తికి.

'పదవీ విరమణ' చేయబోయే వారికి శుభాకాంక్షలు ఎందుకు చెప్తారో బోధపడిందతడికి.

అంతేకాదు... పదవీ విరమణానంతర జీవితం గురించి పద్మనాభాన్ని ప్రశ్నించినప్పుడు అతడెందుకు నవ్వాడో కూడా అవగతమైంది.

ఇప్పుడేం చేయాలి!?

జీవితాన్ని ఆక్రమించుకోబోతున్న శూన్యాన్ని ఎలా పారద్రోలాలి!? కింకర్తవ్యం?

★★★

"తప్పు నీదేరా కృష్ణా...'' అన్నాడు పద్మనాభం జేబులోంచి పొడుం డబ్బా తీసి ఓ పట్టు పడుతూ.

"నాదా! అయినవాళ్లతో కాస్సేపు హాయిగా గడపాలని కోరుకోవడం కూడా నేరమేనా!?'' తెల్లబోయాడు కృష్ణమూర్తి.

"సువ్వూమాటికీ..." నొక్కి వక్కాణించాడు పద్మనాభం, కృష్ణమూర్తి మాటలకు చిన్నగా నవ్వుతూ.

"అను..అను... నువ్వు కూడా నన్నే అను. ఎవరికి ఏ సహాయం చేయాలనుకున్నా అక్కరలేదని దూరంగా నెట్టేస్తున్నారు... అర్ధాంగితో ఆహ్లాదంగా గడపాలనుకుంటే భజనలు, పూజలు అంటూ ఊళ్లు పట్టిపోతోందావిడ...కనీసం అమ్మైనా నా బాధ అర్థం చేసుకుని ఓదార్పునిస్తుందా అంటే అదీలేదు... ఆవిడకి ఇరవై నాలుగు గంటలూ టీవీ తోనే కాలక్షేపం..." కళ్లంట నీళ్లు తిరగ్గా అక్కసుగా పలికాడు కృష్ణమూర్తి.

"కూల్‌డౌన్ కృష్ణా... కూల్ డౌన్..." స్వాంతన చేకూర్చే ఉద్దేశ్యంతో వీపు తట్టాడు పద్మనాభం.

తనని తాను నిభాయించుకున్నాడు కృష్ణమూర్తి.

ప్రాణస్నేహితుడి ముందు మనసులో వ్యధ చెప్పుకున్నాక మనసు కాస్త తేలిక పడింది.

"నువ్వేమనుకోనంటే ఒక్క మాటరా కృష్ణా..." అన్నాడు పద్మనాభం.

చెప్పమన్నట్లుగా చూశాడు కృష్ణమూర్తి.

"వెనకటికి ఒక చీమ నా బంగారు కన్నంలో వేలు పెడితే నే కుట్టనా అందట.... నీదీ అదే పరిస్థితి. అర్థమయిందా..." అన్నాడు పద్మనాభం నింపాదిగా.

"ఒరేయ్ పద్మూ..." నివ్వెరపోయాడు కృష్ణమూర్తి.

"ఇన్నాళ్ల బట్టీ ఒక పద్ధతి ప్రకారం సాగిపోతున్న జీవనశైలిని భగ్నం చేసి, అస్తవ్యస్తం చేసే హక్కు నీకు లేదు... సిస్టమాటిక్‌గా నడిచిపోతున్న పనుల షెడ్యూల్ వాళ్లది. పనిమాలా వెళ్లి వాళ్ల పనులకి అడ్డం తగులుతూ, కాళ్లల్లో కర్రలా వ్యవహరించడం నీకు తగదు. ఎవరి పనులు వారిని చేసుకోనీ... నీ సహాయం అర్థించినప్పుడు చేయి.. లేదంటే ఊరుకో.." హితోపదేశం చేసాడు పద్మనాభం.

ఏదో అర్థమైనట్లుగా తల పంకిస్తూ "అది సరే... మీ చెల్లాయికి, మా అమ్మకి ఏమైంది... వారి వ్యాపకాలు ప్రక్కన పెట్టి కాస్సేపు నాతో గడపలేరా" ఆర్తిగా అడిగాడు కృష్ణమూర్తి.

చిన్నపిల్లాడిలా అమాయకంగా అంటున్న అతడిని చూసి నవ్వు, జాలి కలగలిపిన భావనొకటి ప్రత్యక్షమైంది పద్మనాభం ముఖ మండలంలో.

"నీ ఉద్యోగ విధులలో తలమునకలుగా నిమగ్నమై ఉన్నప్పుడు నీకీ ఆలోచనలేమీ రాలేదు. ఇంట్లోని మనుషులకి ఎలా ఊసుపోతోందో తెలుసుకోవాలన్న ఉత్సుకతా కలుగలేదు. ప్రొద్దుట్నుండీ ఇంట్లో అందరికీ వండి వార్చి అలసిపోయిన చెల్లెమ్మ తన మనసుకి స్వాంతన కలుగజేసుకునేందుకు గుళ్లు గోపురాలకి, భజనలకి తిరుగుతూ తనకి కావల్సిన వ్యాపకం కల్పించుకుంది. ఇక మీ అమ్మగారి సంగతంటావా! ఇంట్లోని వారు ఎవరికీ వారే యమునా తీరే' అన్నట్లు ప్రవర్తిస్తూండడంతో, ఒంటరితనం భరించలేక తనకు కావల్సిన ఆనందాన్ని టీవీ కార్యక్రమాల్లో వెదుక్కుంది ఆవిడ.

ఇవాళ నువ్వు రిటైరై ఇంట్లో కూర్చున్నావని, వాళ్ల వాళ్ల వ్యాపకాలు ఎలా వదులుకోగలరు చెప్పు! దొరక్క దొరక్క నీకు లభించిన సమయాన్ని వెచ్చించి, ఏవో వ్యాపకాల్ని సృష్టించుకోవాలన్న తపనతో, ఇంట్లోని వారి వ్యాపకాలకు అవరోధంగా నిలుస్తున్నావన్న సంగతి గుర్తించు..." కృష్ణమూర్తికి అర్థమయ్యే రీతిలో విడమరిచి చెప్పాడు పద్మనాభం.

"అయితే... నేనేం చేయాలి?" దారి - తెన్ను తెలియని పాంథుడిలా అడిగాడు కృష్ణమూర్తి.

త్రికాల జ్ఞానిలా చిద్విలాసంగా నవ్వి "నీకిష్టమైతే మీ శ్రీమతితో పాటు పూజలకి, భజనలకి వెళ్లు. దీనులకు సేవ చేయి. నీ వలన కాదనుకుంటే మీ అమ్మగారితో కలసి టీవీ సీరియల్స్ చూడు... సవివరంగా వాటి గురించి చర్చించు.అదీ వద్దనుకుంటే నీ మనసుకి ఆనందాన్నిచ్చే సరికొత్త హాబీ సృష్టించుకో.. గార్డెనింగ్, పేదపిల్లలకి ఉచితంగా చదువు చెప్పడం ఇలాంటివేవన్నా...లేకపోతే ఇంకొక పని కూడా చేయవచ్చు... జీవితంలో ఏదో సాధించాలని అనుకొని, సమయం కుదరక విడిచి పెట్టేసిన పాత హాబీలేమన్నా ఉంటే కొనసాగించు. అంతేగానీ... మిగిలిన వారి పనులకు ఆటంకంగా నిలిచే వ్యాపకం మానుకో..." హితబోధ గావించాడు పద్మనాభం.

కృష్ణమూర్తికి జ్ఞానోదయం అయ్యింది.


కర్తవ్యం బోధపడింది.

గీతోపదేశం గావించిన శ్రీకృష్ణుడి ఎదుట మోకరిల్లిన పార్థుడల్లే పద్మనాభం పాదాల వద్ద సాష్టాంగపడ్డాడు.

మరి నాలుగు రోజుల తరువాత చిన్నప్పుడెప్పుడో నేర్చుకొని మానేసిన సంగీతాన్ని తిరిగి నేర్చుకునేందుకు, ప్రముఖ విద్వాంసుడైన కోదండ పాణిని ఆశ్రయించాడు కృష్ణమూర్తి ఎవరెంతగా నవ్వినా పట్టించుకోకుండా.

★

## పండ్ల రసాలు...



తాజా పండ్లరసాలు ఆరోగ్యాన్ని అందిస్తాయి. పండ్లరసాలను తయారు చేసుకునేవారు నవనవలాడే పండ్లను ముందుగా ఎంచుకోవాలి. వాటిని శుభ్రంగా కడిగి భద్రపరచుకోవాలి. తయారుచేసిన పండ్లరసాలలో మిరియాల పొడి, రాతి ఉప్పు, నిమ్మరసాన్ని వాడితే ఆరోగ్యానికి మంచిది. రుచిగా కూడా వుంటుంది. నారింజ జ్యూస్ తయారు చేస్తున్నప్పుడు తొక్కలు జ్యూస్‌లో కలవకుండా జాగ్రత్తపడాలి. ఆపిల్ జ్యూస్‌లో గింజలు రాకుండా చూడాలి. పండ్లరసాన్ని తయారు చేసిన వెంటనే తాగేయాలి. లేదంటే వాటిల్లోని అమూల్యమైన పోషకాలు శరీరానికి అందవు. పండ్లరసాలు తయారుచేసే పరికరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే అవి కలుషితమై ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదముంది.

-కాలిపు శంకరరావు

